

యథేచ్ఛగా గంజాయి దందా

- రైలు మార్గంలో జిల్లాకు సరఫరా
- జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో అడ్డాలు
- యువత, కళాశాలల విద్యార్థులే టార్గెట్

మంచిర్యాల, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గంజాయి వినియోగం చాపకింద నీరులా విస్తరిస్తోంది. పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా యువత, కళాశాలల విద్యార్థులే లక్ష్యంగా దందా సాగుతోంది. జిల్లా కేంద్రంలో గంజాయి సరఫరా యథేచ్ఛగా కొనసాగుతుండగా, బానిసైన యువత భవిష్యత్‌ను అంధకారమవుతోంది. యువత బలహీనతలను ఆసరాగా చేసుకుంటున్న ఏజెంటు వ్యవస్థ అందినకాడికి దండుకుంటున్నారు. జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గంజాయి అడ్డాలు ఏర్పాటైనప్పటికీ నిఘా వ్యవస్థ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుండటం విమర్శలకు దారి తీస్తోంది. పక్కా సమాచారంతో అధికారులు దాడులు జరుపుతున్నప్పటికీ వారి కళ్ళుగప్పి గంజాయి సరఫరాకు అనేక మార్గాలను అన్వేషిస్తున్నారు.

● యువతే లక్ష్యంగా...

జిల్లాకు సరఫరా అవుతున్న గంజాయి, హెరాయిన్‌లాంటి మత్తు పదార్థాలు యువత, కళాశాలల విద్యార్థులే లక్ష్యంగా విక్రయాలు జరుగుతున్నాయి. గతేడాది బెల్లంపల్లిలోని పాలిటెక్నిక్ కళాశాలలో గంజాయి సేవిస్తున్నారన్న సమాచారంతో ఆరుగురు విద్యార్థులను సస్పెండ్ చేశారు. మంచిర్యాలకు చెందిన ఓ వ్యక్తి కళాశాలలోని విద్యార్థులకు గంజాయి అందజేస్తున్నట్లు తెలిసింది. మత్తు పదార్థాల వినియోగంపై పోలీసులు లోతుగా దర్యాప్తు జరిపితే జిల్లాలో గంజాయి, హెరాయిన్, ఇతర మత్తు పదార్థాల సరఫరా చేస్తున్న ముఠాల గుట్టు రట్టయ్యే అవకాశాలున్నాయి. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం గంజాయిని నామరూపాలు లేకుండా చేయాలని ఆదేశించినప్పటికీ జిల్లాలో జోరుగా విక్రయాలు సాగుతుండటం ఆందోళనకు గురి చేస్తోంది.

● రైలు, రోడ్డు మార్గాల ద్వారా జిల్లాకు...

జిల్లా కేంద్రంలో ప్రధాన రైలు మార్గం అందుబాటులో ఉండటంతో స్మగ్లర్లు యథేచ్ఛగా గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర, వరంగల్ నుంచి పలు రైళ్ల ద్వారా మంచిర్యాలకు తరలిస్తూ ఇక్కడి ఏజెంట్లకు విక్రయిస్తున్నారు. రైళ్లతోపాటు రోడ్డు మార్గంలోనూ గంజాయి సరఫరా అధికంగా జరుగుతోంది. ఏజెంట్లు ప్యాకెట్ల రూపంలోకి మార్చి వివిధ ప్రాంతాల్లోని యువత, విద్యార్థులకు సరఫరా చేస్తున్నారు. గతంలో జైపూర్ మండల కేంద్రంలో పోలీసుల దాడుల్లో పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడింది. మంచిర్యాల బస్టాండులోనూ ఓ మహిళ వద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సెప్టెంబరులో శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం సమీపంలో ట్రాక్టర్ బోల్తా పడగా అందులో నుంచి పెద్ద మొత్తంలో గంజాయి సంచులు బయటపడటం పోలీసులను నివ్వెర పరిచింది. స్మగ్లర్లు పరారుకాగా, గంజాయి సంచులతో ఉన్న ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

● వందల సంఖ్యలో అడ్డాలు...

జిల్లా కేంద్రంలోని హమాలివాడ అశోక్ రోడ్డు, స్థానిక పోచమ్మ చెరువు, పాత మంచిర్యాలలోని సబ్ స్టేషన్ ఏరియా, స్థానిక శాలివాహన విద్యుత్ ప్లాంటు, కాలేజీ రోడ్డు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో యువత గంజాయి సేవిస్తున్నారు. గోదావరి ఒడ్డున నిత్యం గంజాయి ప్యాకెట్లు కొనుగోలు చేస్తున్న యువత అక్కడి నిర్మానుష్య ప్రాంతాల్లో సేవిస్తున్నట్లు తెలుస్తోంది. హాజీపూర్ మండలం గుడిపేటలో గంజాయి విక్రయాలు జోరుగా జరుగుతున్నట్లు సమాచారం.

● విస్తరిస్తున్న హెరాయిన్ వినియోగం...

గంజాయితోపాటు అత్యంత ప్రమాదకరమైన మత్తు పదార్థం హెరాయిన్ కూడా జిల్లాలో విరివిగా లభ్యం అవుతోంది. మంచిర్యాల పట్టణ కేంద్రంగా హెరాయిన్, ఇతర మత్తు పదార్థాల సరఫరా జోరుగా సాగుతోంది. జిల్లా కేంద్రంలోని హమాలివాడకు చెందిన ఓ వ్యాపారి హెరాయిన్ విక్రయాలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో గుట్కా వ్యాపారం నిర్వహించిన సదరు వ్యక్తి అతి తక్కువ సమయంలో లక్షలకు పడగలెత్తాడు. మహారాష్ట్రలోని నాగపూర్ ప్రాంతం నుంచి హెరాయిన్‌ను దిగుమతి చేసుకుంటూ యువతకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

బీసీ గణన వెంటనే చేపట్టాలి



మాట్లాడుతున్న నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 21 : బీసీ గణన వెంటనే చేపట్టేలా ప్రధాని నరేంద్ర మోదీకి ఆలోచన కలిగించాలని కోరుతూ జిల్లా బీసీ ఐక్యవేదిక నాయకులు కట్టపోచమ్మ గుడిలో పూజలు నిర్వహించారు. బీసీ జనాభా లెక్కలు సేకరిస్తామని హామీ ఇచ్చిన మోదీ ప్రభుత్వం అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి వెనక్కు తగ్గిందని వారు ఆరోపించారు. బీసీ జనాభా లెక్కలు తేలితేనే రిజర్వేషన్లు, చట్టసభల్లో సీట్లు తేలుతాయని, ఇతర సంక్షేమ ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. బీసీ హితం కోరే వారినే రాజకీయ పీఠం ఎక్కించాలని, వచ్చే ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని కోరారు. బీసీ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సీనియర్ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, అఖిల గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బుద్ది చంద్రమౌళి, కురుమ సంఘం జిల్లా నాయకులు సమ్ము రాజన్న, రాజు, తిరుపతి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులందరిని ఆదరించాలి



మాట్లాడుతున్న ఉద్యమ కమిటీ నాయకులు

మందమర్రి టౌన్, జనవరి 21: తెలంగాణ ఉద్యమకారులందరినీ ఆదరించాలని మలి దశ ఉద్యమకారుల మందమర్రి కమిటీ కన్వీనర్ విజయ్‌కుమార్, కోకన్వీనర్లు మొయ్య రాంబాబు, సలాముద్దీన్‌లు తెలిపారు. ఆదివారం సింగరేణి పాఠశాల మైదానంలో తెలంగాణ మలి దశ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం 2001 నుంచి ఉద్యమాలు చేశారని, ప్రభుత్వం కేసులు ఉన్న వారిని పరిగణలోకి తీసుకుంటున్నారని, ఇది సరియైంది కాదన్నారు. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, అసెంబ్లీ ముట్టడి, సకల జనుల భేరి, తదితర ఉద్యమాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకొన్నామన్నారు. ప్రభుత్వమే కమిటీ వేసి ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు తీసుకుంటే బాగుంటుందన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యం కల్పించాలని, ఉద్యమకారులకు ఉచిత బస్సు, ఆరోగ్య కార్డులు, 300 గజాల స్థలం అందజేయాలని, పది వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. నాయకులు పల్లె సమ్మయ్య, సాగర్, సంపత్ పాల్గొన్నారు.

మాదిగ జాతి అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న ఆదిజాంబవ కమిటీ నాయకులు

మందమర్రి టౌన్, జనవరి 21: మాదిగ జాతి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆది జాంబవంతుల కమిటీ అధ్యక్షుడు వాసాల శంకర్, ప్రధాన కార్యదర్శి గీదునూరి శంకర్, గౌరవ అధ్యక్షుడు శంకర్‌లు తెలిపారు. ఆదివారం సింగరేణి పాఠశాల మైదానంలో ఆదిజాంబవ కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాదిగలపై ఇతర కులాల ఆధిపత్యం కొనసాగుతుందని, దీనికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. గ్రామాల, పట్టణ కమిటీలు వేసి మాదిగ జాతి ఐక్యతను చాటుతామని పేర్కొన్నారు. రాయనర్సు, లక్ష్మణ్, సంగి రవి, తదితరులు పాల్గొన్నారు. పట్టణ ఆదిజాంబవంతుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి శంకర్, ప్రధాన కార్యదర్శిగా బీదునూరి శంకర్, గౌరవ అధ్యక్షుడిగా తుంగపిండి శంకర్, సభ్యులుగా దాసరి రాయనర్సు, కోశాధికారిగా కల్వల లచ్చన్న, ఉపాధ్యక్షుడిగా తుంగపిండి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడిగా కె వినయ్, నందిపాటి రాజ్‌కుమార్, కర్ణాకర్, ఉన్నారు.

పీడీఎస్ రైస్‌ను పట్టుకున్న యువకులు

జైపూర్, జనవరి 21 : మండలంలోని కాసింపల్లెలో ఉన్న రైస్‌మిల్లుకు ఆదివారం రెండు లారీల పీడీఎస్ రైస్‌ను తీసుకువచ్చి డంపింగ్ చేస్తుండగా స్థానిక యువకులు అడ్డుకున్నారు. ఈ విషయమై రైస్‌మిల్లు యజమానిని అడుగగా, గత ప్రభుత్వ హయాంలో రైతుల వద్ద సేకరించిన వడ్లను అమ్ముకున్నామని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బియ్యం అందజేయాలని కోరడంతో గత్యంతరం లేక అధికారుల అనుమతితోనే పీడీఎస్ రైస్‌ను తీసుకువస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రామమందిర ప్రారంభోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలి

ఏసీసీ, జనవరి 21: అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవాన్ని ప్రజలంతా పండుగల జరుపుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గర్మిళ్ల హన్మాన్ ఆలయంలో ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, వందల ఏళ్ల హిందువుల కల అయోధ్య రామమందిరం సాకారం అవుతున్న వేళ దేశమంతా పండుగ వాతావరణం నెలకొందన్నారు. బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరుగనున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టే శోభాయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుల నియామకం

ఏసీసీ, జనవరి 21: పలు మండలాల అధ్యక్షులను నియమించినట్లు ఆదివారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. నస్పూర్ సత్రం రమేష్, హాజీపూర్ గడ్డం స్వామి, చెన్నూర్ కొరకొప్పుల వంశీ, జైపూర్ దుర్గాప్రసాద్, భీమారం గౌతంరెడ్డి, మందమర్రి మార్త కుమార్, క్యాతన్‌పల్లి వేముల అశోక్, తాండూర్ మహీధర్ గౌడ్‌లను నియమించామని, ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు.

నేడు చికెన్ సెంటర్లు బంద్

భీమారం, జనవరి 21: అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన సందర్భంగా మండల కేంద్రంలోని చికెన్ సెంటర్లు సోమవారం బంద్ చేస్తున్నట్లు యజమానులు ఒక ప్రకటనలో తెలిపారు.

కొమురం భీం పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

కాసిపేట, జనవరి 21: జల్, జంగల్ జమీన్ కోసం నిజాం సర్కారుతో పోరాడి అమరుడైన కొమురం భీం పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆదివాసి హక్కుల కోసం ఐక్య ఉద్యమాలు చేయాలని ఆసిఫాబాద్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు అన్నారు. ఆదివారం దేవాపూర్‌లో ఏర్పాటు చేసిన కొమురం భీం విగ్రహావిష్కరణకు హాజరయ్యారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎలాంటి గుర్తింపు లేని జోడేఘాట్‌ను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసి ఆసిఫాబాద్‌కు కొమురం భీం జిల్లా అని నామకరణం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీ రైతులకు పోడు పట్టాలు ఇచ్చినప్పటికీ అటవీ అధికారులు గిరిజనులపై దాడులు ఆపడం లేదన్నారు. ఈ విధానం మార్చుకోక పోతే ఆదివాసీల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఓరియంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో గిరిజన భూనిర్వాసితులు పోటీ చేయాలని కోరారు. అప్పుడే ఓరియంట్ యాజమాన్యం మెడలు వంచి ఉద్యోగాలు సంపాదించుకోవచ్చన్నారు. వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి, అసలైన ఆదివాసీలకు న్యాయం జరిగే వరకు ఆదివాసీలు ఐక్యంగా పోరాటాలు చేయాలన్నారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ వలస లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ఉద్యమం నడుస్తున్న తరుణంలో ఆదిలాబాద్ ఎంపీ సోయం బాబురావు ఉద్యమాన్ని బీజేపీకి తాకట్టు పెట్టారన్నారు. ఆదివాసి ఉద్యమాలను ఆదివాసీలే నీరుగార్చే పనులు చేయడంతో విఫలమవుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమాలు వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థలో మార్పుకోసం పోరాటం చేసినప్పుడే ప్రజలు చైతన్యవంతులు అవుతారన్నారు. ప్రజల కోసం పోరాటలు చేసే ప్రజా ఉద్యమకారులను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. హక్కుల సాధనలో ఆదివాసీల పక్షాన పోరాడేందుకు తాను ముందు ఉంటానన్నారు.

ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ నేటి యువత పాశ్చత్య పోకడలకు అలవాటు పడి ఆదివాసీ సంస్కృతి సంప్రదాయా లను వదిలేస్తున్నారన్నారు. గోండు సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు సజీవంగా అందించే బాధ్యత ప్రతీ ఆదివాసీపై ఉందన్నారు. యువత వ్యసనాలకు బానిస కాకుండా సన్మార్గంలో ఉండి ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన మహనీయులు అంబేద్కర్, కొమురం భీంల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. గిరిజనుల్లో అత్యధికంగా చదువుకు దూరంగా ఉండటం వల్లనే చైతన్యవంతులు కావడం లేదన్నారు. ప్రజల పక్షాన ఉండి సమస్యలపై పోరాటం చేస్తానన్నారు.

ఆదివాసి గిరిజన సంప్రదాయ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. కేజీబీవీ, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినుల ప్రదర్శనలు, సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కొమురంభీం మనుమడు సోనేరావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్, ఎంపీపీ లక్ష్మి, సర్పంచ్‌లు తిరుమల అనంతరావు, అడే జంగు, సత్యపాల్‌రావు, విగ్రహ దాత దాసరి వెంకటరమణ, ఎంపీటీసీ పద్మశంకర్, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి





సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి భారతి లక్‌పతి నాయక్, సీసీసీలో పోలింగ్ కేంద్రం పరిశీలన

మంచిర్యాల కలెక్టరేట్, జనవరి 21: ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫిబ్రవరి 8 వరకు చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ-2024ను పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి.భారతి లక్‌పతి నాయక్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, రిటర్నింగ్, నియోజకవర్గ, బూత్ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. మంచిర్యాల, ఆదిలాబాద్, కుమరంభీం-ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు బదావత్ సంతోష్, రాహుల్‌రాజ్, హేమంత్ బోర్కడే, ఆశిశ్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాబితాలో సవరణ ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఫారం నంబర్ 7, 8లు స్వీకరించి తప్పుల్లేని ఓటరు జాబితా సిద్ధం చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 2న అభ్యంతరాలను, ఫిర్యాదులను పరిష్కరించి 6వ తేదీన తుది జాబితా రూపొందించాలన్నారు. మంచిర్యాల కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ, జిల్లాలో అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. మంచిర్యాల ఆర్‌డీవో రాములు, చెన్నూర్ ప్రత్యేక సబ్ కలెక్టర్ సిడాం దత్తు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో రాజకీయ పార్టీల పాత్ర కీలకం

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో రాజకీయ పార్టీల పాత్ర కీలకమని ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి.భారతి లక్‌పతి నాయక్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు బి. రాహుల్, దీపక్, ఫైజన్ అహ్మద్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమావేశం నిర్వహించారు. భారతి లక్‌పతి నాయక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలన్నారు. 22వ తేదీన ముసాయిదా జాబితాను రూపొందించి అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించాలన్నారు. పూర్తి వివరాలతో వచ్చే నెల 8వ తేదీన తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు. ఒక పోలింగ్ కేంద్రంలో 1500 మంది వచ్చే విధంగా, ఒకే కుటుంబానికి చెందిన వారు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ద్వారా నియమితులైన ఏజెంట్లు బీఎల్‌ఓలకు సహకరించాలని కోరారు. అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నస్పూర్: సీసీసీలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి బి. భారతి లక్‌పతి నాయక్ పరిశీలించారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు, బూత్ లెవల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. సవరణలతో కూడిన ముసాయిదా జాబితాను రూపొందించాలన్నారు. ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించాలని తుది జాబితాను ప్రచురించాలని ఆదేశించాలన్నారు.

వైభవంగా రామాయణ మహాయాగం



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

ఏసీసీ, జనవరి 21: జిల్లా కేంద్రంలో రామాయణ మహాయాగం ఆదివారం రెండో రోజు కొనసాగింది. అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు సురేఖల ఆధ్వర్యంలో మూడు రోజుల సుదర్శన నారసింహ సహిత విశ్వశాంతి రామాయణ మహాయాగాన్ని నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం స్థాపిత దేవతా పూజ, నిత్య పూర్ణాహుతి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య యజ్ఞాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం లలిత సహస్రనామ పారాయణం, దీపోత్సవం, సామూహిక భజన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మంగీలాల్ సోమాని, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, ప్రజలు పాల్గొన్నారు.

నేడు ఎంఆర్‌సీ ప్రారంభం

భీమారం, జనవరి 21: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల విద్యావనరుల కేంద్రం(ఎంఆర్‌సి)ను సోమవారం ఎమ్మెల్యే వివేక్ ప్రారంభిస్తారని ఎంఈవో రాధాకృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను ఆధునికీకరిస్తాం

మంద మర్రి టౌన్, జనవరి 21 : మందమర్రి బస్టాండ్‌ను ఆధునికీకరిస్తామని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం బస్టాండ్ ఆవరణలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. మాట్లాడుతూ తన తండ్రి కాకా హయాంలో బస్టాండ్ నిర్మాణం జరిగిందని, బస్టాండ్‌లోకి బస్సులు రాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టామని, అన్ని బస్సులు వచ్చేలా చూస్తానన్నారు. హైదరాబాద్‌కు సూపర్ లగ్జరీ బస్సు కావాలని అడిగారని, దానిని కూడా ఏర్పాటు చేస్తానని తెలిపారు. వచ్చే నెల సమ్మక్క సారక్క జాతర ఉన్నందున ఆర్టీసీ ఆదాయం కోసం అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. ప్రయాణికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమకు ఫోన్ చేసి తెలపాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, నాయకులు గుడ్ల రమేష్, సొత్కు సుదర్శన్, తిరుమల్, గుడ్ల శ్రీనివాస్, వ్యాపార కమిటీ అధ్యక్షుడు విజయ్, కొమురయ్య పాల్గొన్నారు.

రైళ్లు ఆపాలని ఎమ్మెల్యేకు వినతి

మందమర్రి రైల్వేస్టేషన్‌లో సింగరేణి, రామగిరి రైళ్లను నిలపాలని ఎమ్మెల్యేకు స్థానికులు వినతి పత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఈ రైళ్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, హైదరాబాద్, వరంగల్ నగరాలకు వెళ్లాలంటే మంచిర్యాల, బెల్లంపల్లికి వెళ్లాల్సి వస్తుందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే దక్షిణ మధ్య రైల్వే వారితో మాట్లాడుతానని తెలిపారు.



మరుగుదొడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేక్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.

ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు : నం.1) శ్రీ గూడెం ప్రవీణ్ కుమార్ తండ్రి గూడెం బాలగౌడ్, నం. 3-2-221/9, భాగ్యనగర్, ఆదిలాబాద్-504001. నం.2) శ్రీమతి గూడెం రాజమణి భర్త గూడెం బాలగౌడ్, ఇం.నం. 4-22, కర్నాల్‌పల్లి, చేగుంట మండలం, చిన్న శివునూర్, మెదక్-502 255 నుండి 20-01-2024 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 19-01-2024 నాటికి రూ. 12,42,616/- (రూపాయలు పన్నెండు లక్షల నలభై రెండు వేల ఆరు వందల పదహారు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు- సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తి

(శ్రీ గూడెం ప్రవీణ్ కుమార్ తండ్రి గూడెం బాలగౌడ్‌కి చెందిన ఆస్తి)

ఆదిలాబాద్, మావల గ్రామ పంచాయతీ మరియు మండలం, దస్నాపూర్ గ్రామం, సుభాష్‌నగర్, వాటర్ ట్యాంక్‌కు సమీపాన గల 33 x 33 = 1,089 చ.అ. = 121.00 చ.గజాలు = 101.16 చ.మీ అందులో గల బిల్డింగ్ ఏరియా 825.00 చ.అ. విస్తీర్ణ కొలతలు గల MPL G.P. D.No.3-24 గల RCC నివాస భవనం. సరిహద్దులు: తూర్పు: అంగన్‌వాడి కేంద్రం, పశ్చిమం: రోడ్, ఉత్తరం: మారుతి ఇల్లు, దక్షిణం: సంజీవ్ ఇల్లు.

రిజర్వు ధర: రూ. 14,00,000/-

(రూపాయలు పద్నాలుగు లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీ :	ప్రదేశం
12-02-2024	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదిలాబాద్ శాఖ 4-3-75/2, హమీద్‌పుర, నేతాజీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001. టెలిఫోన్ నం. 08732-233905, సెల్ నం.9391729543

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :

1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదిలాబాద్ శాఖ, 4-3-75/2, హమీద్‌పుర, నేతాజీ చౌక్ సమీపాన, ఆదిలాబాద్-504001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్డను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్డను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08732-233905, సెల్ నం.9391729543 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ట్రాన్స్‌ఫర్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్డను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేదీ : 20.01.2024 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN-L65110TN1904PLC001287

టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

ప్రభుత్వ సలహాదారుగా హర్కార వేణుగోపాల్‌రావు

గోదావరిఖని, జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా (ప్రొటోకాల్ ప్రజా సంబంధాలు) హర్కార వేణుగోపాల్‌రావు నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశాలు జారీ చేశారు. క్యాబినెట్ ర్యాంకు హోదా కల్పించనున్నట్టు ఆ ఆదేశాల్లో పేర్కొన్నారు. విలేజి రామగుండంకు చెందిన హర్కార వేణుగోపాల్‌రావు ప్రస్తుతం ఏఐసీసీ సభ్యుడిగా పని చేస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర

చెన్నూర్, జనవరి 21 : అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని ఆదివారం రాత్రి చెన్నూర్‌లో శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించారు. అయ్యప్ప ఆలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర పట్టణ పురవీధుల గుండా కొనసాగింది. బాజా భజంత్రీలు, మంగళవాయిద్యాలు, చిన్నారులు, మహిళల కోలాటాల నడుమ వైభవంగా కొనసాగింది. శ్రీరామ నామస్మరణతో పట్టణం పులకించిపోయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ వాసుదేవరావు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బాధ్యులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న జడ్పీ చైర్మన్ కృష్ణారావు

బెజ్జూరు, జనవరి 21: మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కొట్రంగి రామకృష్ణ తండ్రి పోచమేర ఇటీవల మృతి చెందడంతో ఆదివారం జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ నానయ్య, నాయకులు జగ్గాగౌడ్, బషరత్ ఖాన్, సతీష్, నాహీర్, జావీద్, లక్ష్మీనారాయణ, జావీద్ పాల్గొన్నారు.


వేములవాడలో నిరంతర దర్శనం

వేములవాడ, జనవరి 21: వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు రానున్న నాలుగు వారాల్లో ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు నిరంతర దర్శన సౌకర్యం కల్పించాలని అధికారులు నిర్ణయించారు. సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. రద్దీ పెరుగుతున్న క్రమంలో స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. వచ్చే నాలుగు వారాల్లో ఆదివారం ఉదయం నుంచి సోమవారం రాత్రి వరకు ఆలయం తెరిచి ఉంచాలని ఆలయ అధికారులు నిర్ణయించారు.

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల




శ్రీరామ జన్మభూమి అయోధ్య రామ్ లాల్ ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవం శుభాకాంక్షలు
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల




SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

అయోధ్య రాముని ఆశీస్సులతో
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



అయోధ్య రాముని ఆశీస్సులతో
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల




అయోధ్య రాముని ఆశీస్సులతో
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

BLOCKBUSTER విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | డిఏస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ వైష్ణవి - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ | ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
బికాన్ - హైటెక్‌సిటీ | ఎంజెలార్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | సినిమాస్ - చందానగర్
అత్రియమ్ - గచ్చిబౌలి | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్2 సోమ - మల్లాపూర్ | రాఘవేంద్ర - మల్కాజిగిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జిబిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | షా ఘౌస్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ | మూవీమ్యాక్స్ - మౌలాలి
| జె.పి.సినిమాస్ - చందానగర్

అయోధ్య రాముని ఆశీస్సులతో
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

GLOBAL CINEMAS LLP

రిపబ్లిక్ డే శుభాకాంక్షలతో...
ఈనెల 26న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ | మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట

GANESH BHARI 9296509333

విజయవంతమైన 2వ వారం



సప్తగిరి 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | సంధ్య 70 - ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ | మల్లికార్జున 70 - కూకట్‌పల్లి | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | భ్రమరాంబ 70ఎంఎం - జీడిమెట్ల | కుమార్ 70 ఎంఎం - అబిడ్స్ | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్
రామకృష్ణ 35ఎంఎం ఎ/సి - అబిడ్స్ | శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ | జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | ఈశ్వర్ 70 - అత్తాపూర్ | శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ | యాదగిరి 70 ఎ/సి - సంతోష్‌నగర్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | శివశక్తి 70 ఎంఎం - కాప్రా | తాక్సాలి 70 - ఇసినిపల్లి | లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ | శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి | BR హైటెక్ - మాదాపూర్ | స్వప్న 70 ఎంఎం - కాటేదాన్
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ | శ్రీరమణ గోల్డ్ - అంబర్‌పేట్ | విమల్ 70 ఎ/సి - బాలానగర్ | ఆరాధన 70 - తార్నాక
| | | VLS శ్రీదేవి 70 - చిలకలగూడ



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ వైష్ణవి - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్‌2 నోవ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ వైష్ణవి - ఆర్.సి.పురం
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఎస్‌2 నోవ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	టివోలి - సికింద్రాబాద్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
	జె.పి.సినిమాస్ - చందానగర్

తెలంగాణ ఉద్యమాన్ని రాజేసింది కళాకారులే

నస్పూర్, జనవరి 21: తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఉధృతం కావడంలో కళాకారుల పాత్ర కీలకమని, తెలంగాణ సాధించిన తర్వాత కళాకారులను పాలకులు నిర్లక్ష్యం చేశారని ప్రొఫెసర్ ఖాసీం అన్నారు. నస్పూర్ కాలనీలో కళాకారుడు రేగుంట చంద్రశేఖర్ అధ్యక్షతన ఆదివారం డప్పు సమ్మయ్య యాదిలో... ఉద్యమకారునికి పాటల నీరాజనం సంతాప సభ జరిగింది. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన డప్పు సమ్మయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఖాసీం మాట్లాడుతూ 2007లో శాంతి యాత్ర ద్వారా తెలంగాణ ఉద్యమానికి దీపంగా నిలబడింది కళాకారులే అన్నారు. కళాకారుల ఆటాపాటలు లేనిదే ఏ సభ, సమావేశాలు జరుగలేదన్నారు. రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కళాకారులను ప్రభుత్వం సరైనా గుర్తింపు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో చాలా వరకు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేశారని, ఉద్యమంలో కీలకమైన కళాకారులను ఎందుకు పర్మినెంట్ చేయలేదని ప్రశ్నించారు. ఉద్యగ భద్రతలేదు, సరైనా వేతనం లేదు, ఎప్పుడు వస్తుందో తెలియని వేతనంతో కళాకారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కళాకారులకు ఉద్యోగ, జీవిత భద్రత ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. సంతాప సభలో తెలంగాణ ధూందాం వ్యవస్థాపక అధ్యక్షుడు అంతడుపుల నాగరాజు, కళాకారులు, గాయకులు గిద్దె రాంనర్సయ్య, తేలు విజయ, నాయకులు కలవేన శంకర్, మేకల దాసు, వంగ తిరుపతి, గజ్జెల్లి రాజలింగు, స్వరమాధురి కళానిలయం, జిల్లా కళాకారుల, సాంస్కృతిక సారధి సభ్యులు, వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. కళాకారులు విరాళాల ద్వారా సేకరించిన లక్ష రూపాయల చెక్కును సమ్మయ్య కుటుంబ సభ్యులకు అందించారు.



సభలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఖాసీం, పాల్గొన్న కళాకారులు, అభిమానులు

మొదలైన సమ్మక్క సారక్క జాతర సందడి


సమ్మక్క బెల్లం ఎత్తుకొని తరలుతున్న మహిళలు, నిలువెత్తు తులాభారం చేసుకుంటున్న భక్తులు

మందమర్రి టౌన్, జనవరి 21: పట్టణంలో వన దేవతలైన సమ్మక్క సారక్క జాతర మొక్కులు ప్రారంభమయ్యాయి. ఆదివారం పలు కార్మిక, కార్మికేతర కుటుంబాలు మొక్కులో భాగంగా అమ్మవార్లకు ఇష్టమైన బెల్లం(బంగారాన్ని) కొనుగోలు చేశారు. మొక్కులు ఉన్న వారు బెల్లం తులాభారం చేసుకున్నారు. దుకాణాల వద్ద తరాజుల వద్ద పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారు. బెల్లం కొనుగోలు చేసేందుకు వస్తున్న కుటుంబాలే కనిపించాయి. ఆదివారం కావడంతో నివాసాల్లో మేకలు, కోళ్ల బలి ఇచ్చి బంధువులకు సంహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. నెల రోజులు జాతర ఉండగానే ఇప్పటి నుంచే ఇష్ట దైవాల పూజలు సాగుతున్నాయి. మేకలు, కోళ్లకు కూడా పెద్దఎత్తున గిరాకీ పెరిగింది. భక్తులను ఆకర్షించేందుకు దుకాణ సముదాయాలు అమ్మవారి ఫోటోను ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా బెల్లం, మేకల, కోళ్ల, మద్యం వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి.

అడ్‌హక్ కమిటీ ఏర్పాటు

జైపూర్, జనవరి 21 : జై భీమ్ సైనిక్ దళ్ జైపూర్ మండల అడ్‌హక్ కమిటీని ఆదివారం ఏర్పాటు చేశారు. ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఆసాది పురుషోత్తం, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గజెల్లి లక్ష్మణ్, రాష్ట్ర అధికార ప్రతినిధి పైడిమల్ల నర్సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రోల్ల నరేష్ సమక్షంలో జరిగిన ఎన్నికలో కన్వీనర్‌గా భోజనపు పరమేశ్వర్, కో కన్వీనర్‌గా మాసు శివకుమార్, సభ్యులుగా కాపారపు రవి, బొజ్జ మల్లేష్, జాగటి సునీల్, బోడ లక్ష్మణ్, నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సొల్లు శ్రీనిష్, జైపూర్ మండల అధ్యక్షుడు శీలం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ కార్యక్రమాలు

భీమిని, జనవరి 21 : మండలంలోని బిట్టూరుపల్లి గ్రామంలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, గ్యాస్ కనెక్షన్ ఈకేవైసీ చేయడం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు అనంతరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ వేణుగోపాల చారి, సర్పంచు గడ్డం ఎ బీజేపీ మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ, కార్యదర్శి జాహీద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

భీమారం, జనవరి 21 : మండల మాల మహానాడు అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చింతల శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని కుల సంఘం నాయకులు భూపెల్లి రాజయ్య, ప్రకాష్, అయిత మధునయ్యలు తెలిపారు. శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని మాలలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సంక్షేమ ఫలాలు అందేందుకు కృషి చేస్తానని, కుల సంఘం అభివృద్ధికి తోడ్పతున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ నాయకులు ఉన్నారు.

కోడిపందెం రాయుళ్ల అరెస్టు

కన్నెపల్లి, జనవరి 21 : కోడిపందెం ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి నుంచి రూ. 3140 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. వీరాపూర్ శివారులో ఆదివారం కోడి పందెం ఆడుతున్నారని సమాచారం మేరకు ఎస్సై దాడులు చేయగా నలుగురిని అదుపులోనికి తీసుకొన్నామన్నారు. 4 కోళ్ల, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, ఐదుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ఆకట్టుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు


సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు, రెబ్బనపల్లిలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఏసీసీ, జనవరి 21 : మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. 1975 నుంచి 1995 వరకు డిగ్రీ విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు పాల్గొని ఆటాపాటలతో ఉత్సాహంగా గడిపారు. చాలా సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులంతా ఒకరినొకరు కుశల ప్రశ్నలు వేసుకున్నారు. సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు సమ్మేళనానికి తరలి వచ్చారు. కళాశాల పూర్వ విద్యార్థి అయిన మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మేళనంలో విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను సన్మానించారు. కళాశాలలో విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారికి వేదిక ద్వారా పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, చిట్ల సత్యనారాయణ, ప్రభాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: రెబ్బనపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-98లో పదో తరగతి వరకు చదివిన వారు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఉన్నత పాఠశాలోని సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఉత్సాహంగా గడిపారు. అప్పటి గురువులను సన్మానించారు. మిత్రురాలు పుష్పలత కుటుంబానికి పూర్వ విద్యార్థులు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఉత్తమ యువరచయితగా కౌటాలవాసి

కౌటాల, జనవరి 2: మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామానికి చెందిన కొసాన్‌కర్ అనిల్ ఉత్తమయువ రచయితగా ప్రశంసాపత్రం అందుకున్నాడు. రెండు రోజులుగా మంచిర్యాలలో సాంస్కృతిక శాఖ, తెలుగు సినీ, టీవీ రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్‌కు సినిమా దర్శకుడు వీఎన్ ఆదిత్య, టెలివిజన్ సీరియల్ దర్శకుడు నాగబాల సురేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నాడు. కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమండ్ల మధుకర్, కళాకారులు పాల్గొన్నారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న అనిల్

ఆలయాల శుద్ధి

బెజ్జూరు, జనవరి 21: అయోధ్య బాలరాముడి విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలోని రంగనాయక, శివాలయం, హనుమాన్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలతోపాటు మండలంలోని వివిధగ్రామాల్లోని ఆలయాలను ఆదివారం శుద్ధి చేశారు. ఆలయాలను నీటితోకడిగి శుభ్రంచేసి చెత్త చెదారం లేకుండా శుభ్రంచేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఆలయ ప్రాంగణంలో చెత్త చెదారాన్ని ఏరివేస్తున్న భక్తులు

మహాపూజ పోస్టర్ల విడుదల

కెరమెరి, జనవరి 2: మండల సరిహద్దులోని ముక్దాంగూడ గ్రామపంచాయతీ అడవుల్లో కొలువైన జంగుబాయి పుణ్యక్షేత్రంలో ఈనెల25న మహాపూజ కార్యక్రమ పోస్టర్లను ఆలయకమిటీ సభ్యులు ఆవిష్కరించారు. అలాగే ఈనెల23న రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనసూయ, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మీ, వెడ్మ బొజ్జుపటేల్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాజీరావు, శ్యాంరావు, దౌలత్‌రావు, జంగు తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

ముగిసిన వాలీబాల్ క్రీడలు


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న బీజేపీ నాయకుడు

దహెగాం, జనవరి 21: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని బీజేపీ మండలాధ్యక్షుడు ధనుంజయ్ అన్నారు. మండలంలోని పీకలగుండం గ్రామంలో నిర్వహిస్తున్న పాల్వాయి పురుషోత్తమరావు స్మారక వాలీ బాల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీల్లో ముత్తంపేట ప్రథమ, పీకలగుండం ద్వితీయ బహుమతి గెలు పొందాయి. కార్యక్రమంలో నాయకులు తిరుపతిగౌడ్, దామోదర్, మారుతి, శంకర్, దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

నడకతో మెరుగైన ఆరోగ్యం

● నడకపై అవగాహన కల్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

కాగజ్‌నగర్, జనవరి 21: నడకతో చక్కటి ఆరోగ్యం పెంపొందించుకోవచ్చు. అలాంటి నడకపై అందరిలో ఆసక్తి రేకెత్తించేట్టు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు. ఒక వైపు నడకపై అవగాహన మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేస్తూ వారు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. పదిహేనళ్ల క్రితం పదిమందితో అసోసియేషన్‌ను ప్రారంభించారు. అసోసియేషన్ సేవలు విస్తరించేందుకు సభ్యులంతా తీర్మాణించుకున్నారు. డ్రెస్‌కోడ్ నిర్ణయించుకున్నారు. ఉదయం 5.30నుంచి 7.30 గంటల వరకు రెండు గంటల పాటు వాకింగ్ చేస్తారు. అలాగే నెల రోజులకొకమారు వైద్యశిబిరం ఏర్పాటు చేసి అందరికీ బీపీ, షుగర్, ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారు. ఇప్పటివరకు వచ్చిన ఫలితాల్లో అందరూ ఆరోగ్యంగా ఉండటంతో ఈ సేవలు విస్తరించాలని సంకల్పించుకుని సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. స్కూళ్ల, కాలేజీల్లో అవగాహన సదస్సులు పెట్టారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమ వంతు చేయూతనిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు. అకాల మరణం చెందిన వారి ఇంటికి వెళ్లి సంతాపం ప్రకటిస్తూ తాము ఉన్నామంటూ భరోసా కల్పిస్తున్నారు. ఇలా తమ సేవలను జిల్లా వ్యాప్తంగా చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం ఈ అసోసియేషన్‌లో వందమంది ఉన్నారు.


ఎస్పీఎం క్రీడా మైదానంలో వాకింగ్ చేస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



● ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది..
-ఎం సుభాష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు, వాకర్స్ అసోసియేషన్

నడకతో ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. అనారోగ్యం బారినపడకుండా దినమంతా కూడా అలసటలేకుండా ఉంటుంది. గంటపాటు వాకింగ్ చేస్తే సరిపోతుంది. రోజంగా చాలా ఫిట్‌గా ఉంటారు. పదిహేనేళ్ల నుంచి వాకింగ్ చేస్తున్నాను. చాలా ఆరోగ్యంగా ఉన్నాను.

● సామాజిక సేవా కార్యక్రమాలను చేపడతున్నాం..
-రెడ్డిగోపి, అధ్యక్షుడు, వాకర్స్ అసోసియేషన్



మా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక్క వాకింగే కాకుండా సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నాం. చాలా సంతోషంగా ఉంది. సభ్యులంతా ఉదయం పూటనే వస్తున్నారు. రెండుగంటల పాటు అన్ని సమస్యలు మరిచిపోతాం. కేవలం వాకింగ్ మీదనే దృష్టి సారిస్తాం. వాకింగ్ చేస్తే ఎలాంటి వ్యాధులు దరికి రావు.



● ఒక్క రోజు కూడా తప్పలేదు..
-జగన్, రూరల్ ఏఈ, ట్రాన్స్‌కో

నేను ఉద్యోగరిత్యా చాలా బీజీగా ఉంటాను. అయినా కూడా ఏ ఒక్కరోజు వాకింగ్ చేయకుండా ఉండలేదు. తప్పకుండా నిత్యం ఎస్పీఎం గ్రౌండుకు వస్తాను. రెండు గంటలపాటు వాకింగ్ చేస్తాను. దీంతో దినమంతా ఉల్లాసంగా ఉంటుంది. ఎలాంటి ఇబ్బందులు రావు. చాలాసార్లు వైద్యపరీక్షలు చేయించాను. అంతా నార్మల్‌గా ఉంది. ప్రతిఒక్కరు కూడా వాకింగ్ చేయాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉంటారు.



హైకోర్టు న్యాయమూర్తికి అయోధ్య శ్రీరాముడి అక్షింతలు

ఆసిఫాబాద్, జనవరి 21: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సురేపల్లి నంద, రిటైర్డ్ జస్టిస్ మాధవరావు దంపతులని హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఆసిఫాబాద్ బార్ అసోసియేష్ అధ్యక్షుడు బోనగిరి సతీష్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు అవిడపు ప్రణయ్‌కుమార్ వారికి అందజేశారు.

నేడు శ్రీరాముడి శోభాయాత్ర

వాంకిడి, జనవరి 21: అయోధ్య శ్రీ బాలరాముని విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో శివాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాముడి శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆలయకమిటీ చైర్మన్ ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 21: మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. కేశవరావు, యశోద, మహేష్, గౌతమి, సుశీల, తార, మహేశ్వరి, దుర్గ, కళావతి, ఉమా, వెంకటి తదితరులు ఇంటింటికి తిరిగి అక్షింతలు పంపిణీ చేశారు.

ఉక్కిరిబిక్కిరి

- ఉదయం పూట కమ్మేస్తున్న ఎస్పీఎం పొగ
- ఇబ్బందులు పడుతున్న పట్టణవాసులు


కాగజ్‌నగర్ పట్టణంలో ఎస్పీఎం పొగ

కాగజ్‌నగర్ టౌన్, జనవరి 21: జిల్లా కార్మికవర్గానికి వరప్రదాయినిగా పేరొందిన సిర్పూరు పేపరు మిల్లు(ఎస్పీఎం) ఈ ప్రాంత ప్రజానీకానికి పరోక్షంగా అనారోగ్యాన్ని ప్రసాదిస్తోంది. కాగితం తయారీలో యాజమాన్యం చూపుతున్న శ్రద్ధ ఫ్యాక్టరీ విడుదల చేసే వాయువు కాలుష్యంపై ఏ మాత్రం చూపించటం లేదు. ఉదయం పూట ఎస్పీఎం నుంచి వెలువడే కాలుష్య పూరిత పొగ పట్టణాన్ని కమ్మేస్తోంది. దీంతో పట్టణవాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఎస్పీఎం గేటు, లారీ చౌరస్తా, ఎస్‌బీఐ చౌరస్తా, మార్కెట్ ఏరియాల్లో అధికంగా ఎస్పీఎం పొగ ఆవరిస్తోంది. అంతేగాకుండా భరించలేని వాసన వస్తోంది. ఉదయం వాకింగ్ చేసే వారికి ఇబ్బంది కలుగుతోంది. ఈ వాసనతో ఉదర సంబంధమైన వ్యాధులు వస్తున్నాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయంపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవటం లేదని తెలిపారు. కాగితపు తయారీలో కీలకమైన గుజ్జు శుద్ధి చేసే క్రమంలో 200రకాలకుపైగా రసాయనాలను వినియోగిస్తుంటారు. ఇందులో చాలా మట్టుకు హానికరమైనవే. అయితే పల్ప్ (గుజ్జు) శుద్ధి చేసిన తర్వాత వదులుతున్న వ్యర్థజలాల్లో రసాయన అవశేషాలు మిగిలి ఉండటం వల్ల ఆ నీరంతా కాలుష్య కాసారంగా మారుతోంది. నురగులు కక్కుతూ ప్రవహించే నీటిని కాగజ్‌నగర్ పరిసరాల్లో చాలామంది రైతులు వరిసాగుకు వినియోగించుకున్న పరిస్థితి ఉంది. ఈ విషయంపై వెంటనే విచారణ జరపాలని పదిరోజుల రోజుల క్రితం సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు స్వయంగా రాష్ట్ర కాలుష్యనియంత్ర మండలికి ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు ఏమేరకు స్పందిస్తారో వేచి చూడాలి.

చాలా దుర్వాసన వస్తోంది..
-అంబాల ఓదెలు, కాగజ్‌నగర్

ఎస్పీఎం నుంచి వెలువడే పొగతో ఈ ప్రాంతాలన్నీ దుర్వాసన వేస్తున్నాయి. పొగ ఎస్పీఎం పరిసర ప్రాంతాల కూడళ్లను పూర్తిగా కమ్మేస్తోంది. భరించలేని వాసనతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. చలికాలం కావడం పొగ ప్రభావం తీవ్రంగా ఉంటోంది. దగ్గు, దమ్ము వస్తోంది. మిల్లు ప్రభావంతో చాలా సమస్యలు వస్తున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

ఘోర రోడ్డు ప్రమాదం

- బైక్‌ను ఢీకొట్టిన కంటైనర్ లారీ
- తల్లీ, కొడుకు అక్కడికక్కడే మృతి


షహారాభాను(ఫైల్)


షేక్ ఆసీఫ్(ఫైల్)

ఆసిఫాబాద్ రూరల్, జనవరి 21: జిల్లాకేంద్రం సమీపంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామానికి చెందిన సర్వర్ తన భార్య షహారా భాను (35), షేక్ ఆసీఫ్(16)తో కలిసి బైక్‌పై ఆసిఫాబాద్ మండలంలోని చిర్రకుంట గ్రామంలోగల తన బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఆసిఫాబాద్ దాటిన తరువాత జంక్షన్ వద్ద రెబ్బెనవైపు నుంచి వచ్చిన కంటైనర్.. బైక్‌ను వెనకాల ఢీకొంది. ఈ ప్రమాదంలో కంటైనర్.. తల్లీ కొడుకుల మీది నుంచి వెళ్లింది. ఏం జరిగిందని సర్వర్ వెనక్కి చూసేలోపే అతని భార్య, కొడుకు మృతదేహాలు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన సర్వర్ బోరున విలపించాడు. అదుపు తప్పిన కంటైనర్ రోడ్డుకు అవతలి వైపునకు వెళ్లగా అటుగా వాంకిడి వైపు నుంచి వస్తున్న లారీ కంటైనర్‌కు ఢీకొట్టింది. కంటైనర్ వేగంగా వచ్చి ఢీకొనడంతోనే దుర్ఘటన జరిగిందని సర్వర్ ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని కొద్దిసేపు హైవేపై మృతదేహాలతో నిరసన వ్యక్తం చేశాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే..

ప్రమాదం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగితెలుసుకున్నారు. ప్రమాదం జరగడం బాధగా ఉందని మూలమలుపు ఇబ్బందికరంగా మారిందన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

మహాపాదయాత్ర పోస్టర్ల విడుదల

సిర్పూర్(టి), జనవరి 21: మండల కేంద్రం నుంచి ప్రారంభమయ్యే పేదరిక నిర్మూలన మహాపాదయాత్ర పోస్టర్లను ఎస్సై దీకొండ రమేష్, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాపాదయాత్ర సిర్పూర్(టి) నుంచి హైదరాబాద్ వరకు కొనసాగుతుందన్నారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకు పోతా మన్నారు. ఈపాదయాత్రకు అందరూ సహరించాలన్నారు.

గిరిగ్రామాల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే హరీష్‌బాబు


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

పెంచికలపేట, జనవరి 21: గిరిగ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని కమ్మర్‌గాం, జిల్లెడ, మురళీగూడ గ్రామాల్లో పర్యటించారు. అనంతరం మురళీగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పాలనలో గిరి గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని వాటి అభివృద్ధికి అహర్నిశలు పాటు పడతానని అన్నారు. గతంలో తమ తండ్రి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పాల్వాయి పురుషోత్తమరావు నిర్మించిన గూణపెంకల ఇళ్లు ఇప్పటికీ దర్శణమిస్తున్నాయన్నారు. త్వరలోనే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ప్రతి నిరుపేద కుటుంబానికి విడతల వారీగా సొంతింటి కలను నెరవేరుస్తామని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ నిధులతో ఇంటి కలను నెరవేరుస్తామని అన్నారు. కనర్‌గాం, మురళీగూడ, జిల్లెడ, గుండెపల్లి, నందిగామ గ్రామాలకు గాను హెల్త్ సబ్‌సెంటర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

అటవీ అధికారులు రోడ్డు నిర్మాణానికి అనుమ తులు ఇవ్వడం లేదని అయినా అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ప్రస్తుతం తాత్కాలిక మొరం రోడ్డు వేయిస్తానని అన్నారు. గిరిజనుల భూములను అక్రమంగా పట్టాలు చేసుకుని ఆక్రమిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం పురుషోత్తమరావు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరిబాయి, నాయకులు మధుకర్, మహేష్, భాస్కర్, శంకర్, రాకేష్, శ్రీనివాస్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

సమీకృత కోర్టు భవనాలు నిర్మించాలి


హైకోర్టు న్యాయమూర్తి నందకు వినతి పత్రం అందజేస్తున్న న్యాయవాదులు

ఆసిఫాబాద్, జనవరి 21: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో సమీకృత న్యాయస్థానాల భవన నిర్మాణం చేపట్టాలని జిల్లా బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆదివారం హైదరాబాద్‌లో జిల్లా పోర్టుఫోలియో, హైకోర్టు న్యాయమూర్తి నందకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు ఆదిలాబాద్ ప్రత్యేకకోర్టులో పెండింగ్‌లో ఉండడం వల్ల ఈ ప్రాంతప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. స్పెషల్‌కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు సతీష్‌బాబు, న్యాయవాదులు రవి, హరీష్, చంద్రకుమార్, రామకృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

- జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ టిబ్రెవాల్


మాట్లాడుతున్న జిల్లా అటవీ శాఖాధికారి నీరజ్‌కుమార్ టిబ్రెవాల్

వాంకిడి, జనవరి 21: వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రెవాల్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని సర్కెపల్లి గ్రామంలో పులి దాడిలో మృతి చెందిన పశువుల యజమానులకు నష్ట పరిహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పులిదాడిలో పశువులు మృతిచెందితే తక్షణమే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పులి దాడిలో మృతి చెందిన పశువులకు తక్షణ సాయంగా రూ.5 వేలు అందించి పంచనామా అనంతరం రావాల్సిన నష్ట పరిహారాన్ని పదిరోజుల్లో అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అటవీప్రాంత సమీపంలో సాగు చేస్తున్న రైతులు, వ్యవసాయకూలీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరికైనా పులి కనిపించినా.. పులి అడుగులు కనిపించినా అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

అనంతరం రైతులు రాజుకు రూ.22వేలు, భీంరావుకు రూ.18వేలు, కన్నుకు రూ.18వేలు నష్టపరిహారం అందజేశారు. అలాగే గ్రామంలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విమలబాయి, ఎఫ్ఆర్వో అప్పలకొండ, సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్, సర్పంచ్ నీలాబాయి, విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు


పద్మశాలి సంఘంకు చెక్‌ను అందజేస్తున్న ఎంపీ సోయం బాపూరావు, ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, జనవరి 21: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపూరావు అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్ మండలంలోని సార్సాల గ్రామంలో వికసిత భారత సంకల్ప్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్‌డ్రైన్ వేసి అభివృద్ధి చేస్తామన్నారు. సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరంగా మారాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలతో మారుమూల గ్రామాలకు నిధులు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొంగ సత్యనారాయణ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలెం వెంకటేష్, పుల్ల అశోక్, గ్రామస్థులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి..

పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ఎంపీ సోయం బాపూరావు అన్నారు. ఆదివారం ఆదర్శనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న పద్మశాలి భవన్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పద్మశాలి కులస్థుల అభివృద్ధికి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు మాట్లాడుతూ పద్మశాలిసంఘ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వీటీడీఏ చైర్మన్

సిర్పూర్(యు), జనవరి 21: మండల వీటీడీఏ చైర్మన్ కుంర భీంరావ్ ఆదివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో నెలకొన సమస్యల్ని ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే స్పందించి సిర్పూర్(యు) మండలంలో నెలకొన్న సమస్యల్ని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సహకారంతో ప్రభుత్వానికి నివేదించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

జామ్నిలో ప్రత్యేక పూజలు

జైనూర్, జనవరి 21: శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా మండలంలోని జామ్ని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో సోమవారం అన్నదానం నిర్వహించేందుకు సర్వంసిద్ధం చేశారు. శ్రీరామ నామ జపంలో జామ్ని గ్రామం నిమగ్నమైంది. ఆదివారం రాత్రి నుంచి గ్రామంలో భజనకీర్తనలు ప్రారంభమయ్యాయి.

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరు కావాలి


మాట్లాడుతున్న బజరంగ్ దళ్ జిల్లా అధ్యక్షుడు శివగౌడ్

కాగజ్‌నగర్, జనవరి 21: అయోధ్యలో రామ మందిరంలో రాముడి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా అంతా సహకరించి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరుకావాలని బజరంగ్‌దళ్ జిల్లా అధ్యక్షుడు శివగౌడ్ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే అరుదైన ఘట్టం సుదీర్ఘకాలం తర్వాత ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రామన్ని వీక్షించేందుకు అంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల వారు సహకరించాలన్నారు. మాంసం దుకాణాలు కూడా ఒక్కరోజు బంద్ పాటించాలని ఆయన కోరారు.

మాంసం దుకాణాలను మూసి వేయాలి

బెజ్జూరు, జనవరి 21: అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం మండలకేంద్రంలో మాంసం దుకాణాలను మూసివేయాలని గ్రామస్థులు సర్పంచ్‌ను కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో అయోధ్య బాలరాముడి ఆలయ ప్రాణప్రతిష్ఠాపన లైవ్‌ప్రోగ్రాం ఉంటుందన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహిస్తామని సర్పంచ్, కార్యదర్శికి ఆలయకమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


సర్పంచ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

బాధిత కుటుంబానికి పరామర్శ

సిర్పూర్(యు), జనవరి 21: మండల కేంద్రానికి చెందిన ఆటోడ్రైవర్ పుర్కు అరుణ్ గుండెపోటుతో మృతి చెందగా కుటుంబసభ్యులను ఆదివారం పర్ధాన్ ఉద్యోగుల సంఘం నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా పర్ధాన్ ఉద్యోగ సంఘం నాయకులు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అంజేశారు.

క్రీడా పోటీలు ప్రారంభించిన ఎంఈవో

కౌటాల, జనవరి 21: మండలకేంద్రంలోని ఇన్‌ఫ్రా జీసెస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం క్రీడాపోటీలను ఎంఈవో సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు థామస్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్కంఠ పోరులో సింగరేణి జట్టు విజయం

- కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ హాకీ పోటీలు

శ్రీరాంపూర్, జనవరి 21: కోల్‌ఇండియా ఇంటర్‌కంపెనీ హాకీ టోర్నమెంట్‌లో ఆదివారం జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో ఉత్కంఠపోరు కొనసాగింది. చివరకు సింగరేణి జట్టు విజేతగా నిలిచింది. భూపాలపల్లిలోని కృష్ణకాలనీ అంబేద్కర్ క్రీడామైదానంలో ఈనెల 18న హాకీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆదివారం ఉదయం జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(తెలంగాణ) జట్టు సెంట్రల్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్(ఝార్ఖండ్) జట్టుతో తలపడింది. ఇందులో సీసీఎల్ జట్టు 1 గోల్ చేయగా, సింగరేణి(ఎస్‌సీసీఎల్) జట్టు నాలుగు గోల్స్ చేసి విజయం సాధించి ఫైనల్‌కు చేరింది.

టైగా నిలిచి.. విజయం సాధించి..

సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎస్‌సీసీఎల్ (సింగరేణి-తెలంగాణ), ఎన్‌సీఎల్(మధ్యప్రదేశ్) జట్లు తలపడగా, ఎన్‌సీఎల్ జట్టు ప్రారంభంలోనే 2గోల్స్ చేసింది. సింగరేణి జట్టు పుంజుకొని చివరి మూడునిమిషాల్లో 2గోల్స్ చేసింది. దీంతోమ్యాచ్ టై అయ్యింది. అఫైంర్లు షూటవుట్ ఏర్పాటు చేశారు. ఈ ఉత్కంఠ పోరులో చివరకు సింగరేణిజట్టు విజేతగా నిలిచింది. సింగరేణిజట్టు విజయం సాధించడంతో కంపెనీ అధికారులు, ఉద్యోగులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్ర కాంట్రాక్టర్లతో నష్టపోతున్నాం

మందమర్రి టౌన్, జనవరి 21: ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు కోల్ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు తక్కువ ధరకే టెండర్లు వేయడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని, అసో సియేషన్ కోల్ ట్రాన్స్‌పోర్టు అధ్యక్షుడు బి రాజేంద్రప్రసాద్, గందె రాజన్న, జనార్దన్ అన్నారు. ఆదివారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా కోల్‌ట్రా న్స్‌పోర్టు జీవనాధారంగా జీవిస్తున్న తమకు ఆంధ్రా కాంట్రాక్టర్లు ఉపాధి లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే బొగ్గు రవాణా కోసం లారీలు కొనుగోలుచేసి అప్పులు కట్టలేని దయనీయ స్థితిలో ఉన్నామని తెలిపారు. ఈ విషయంపై అధికారులు స్పందించాలన్నారు. తక్కువరేటుతో టెండర్లు వేసి స్థానికులకు ఉపాధి లేకుండా చేస్తున్న విధానాలపై తాము ఆందోళన చేపడతామనితెలిపారు. ఇప్పటికైనా ఆంధ్ర కాంట్రాక్టర్లు టెండర్లు వేయడం మాను కోవాలన్నారు. లేనిపక్షంలో వారికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. సమావేశంలో నాయకులు రవి, మానులక్ష్మణ్, సదా నందం, సూర్యనారాయణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో కన్నుల పండువగా సంగీత్ సంధ్యా

కాగజ్‌నగర్, జనవరి 21: కాగజ్‌నగర్ పట్టణంలో సంగీత్ సంధ్యా కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని స్థానిక హనుమాన్ ఆలయంలో చేపట్టారు. ఈ సందర్భంగా రాములవారి కల్యాణ మహోత్సవం, లవకుశలతో రామయణ పారాయణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.


హనుమాన్ చాలీసాపై నృత్యప్రదర్శన చేస్తున్న విద్యార్థులు


హాజరైన పట్టణ వాసులు